# ఆఖరిమజిలీ



## వర్షం జోరుగా కురుస్తోంది!

తలుపుమీద వడగళ్ళు పడుతున్నట్లు దడదడ చప్పుడు.

ఒక పాతకాలపు బంగళాలో కాంపౌండ్‌వాల్‌ని ఆనుకుని, గేటుదగ్గరగా ఉన్న అవుట్‌హవుస్ అది. అందులో ఒకే ఒక్క రూము ఉంది. దాన్లోనే డైనింగూ, దాన్లోనే 'శయనింగూ' దాన్లో వుంటున్న నవదంపతులకి.

ఆ రూములోనే ఒక మూల తూముదగ్గర కూర్చుని స్నానం చేస్తోంది రజని.

తలుపుమీద చప్పుడు ఎక్కువయింది. ఆ కొట్టడాన్నిబట్టే అది ఎవరో గ్రహించింది రజని.

"ఏమిటా దూకుడు! పాత తలుపు విరిగిపోతుంది! వస్తున్నా!"

"ప్రతి నిమిషం ప్రతిదానికీ బ్రేకులేస్తావేమిటి? పాత తలుపు విరిగిపోతుంది! కొత్త మంచం విరిగిపోతుంది. ఓహ్ బాష్! తలుపుతెరు!" అన్నాడు శ్రీకాంత్.

"స్నానం చేస్తున్నాను. రావడానికి వీల్లేదు. ఒక్క క్షణం ఆగారి!"

"అయితే ఒక్క క్షణం కూడా ఆగడానికి వీల్లేదు. మంచి దృశ్యములు మిస్ అవరాదు మిసెస్! తలుపు తెరవవే ప్రాణసఖీ!"

"ఏమిటా అల్లరి! ఎవరన్నా వింటారు!'

"తడిసి ముద్దయిపోతున్నాను. తలుపు తెరవమంటుంటే"

జాలిగొంతుతో అతనన్న ఆ మాటలు ఆమె సిగ్గునీ, సంకోచాన్ని కరిగించేశాయి. తడిఒంటిమీద పొడివీరె ఒంటిపొరగా చుట్టేసుకుని తలుపు తెరిచింది.

తడీపొడీ బట్టలలో స్పష్టాస్పష్టంగా కనబడుతున్న ఆమె సోయగాన్ని కళ్ళప్పగించేసి చూస్తూ అలాగే నిలబడిపోయాడు శ్రీకాంత్

"ఇప్పదాకా తడిసిపోతున్నానని కేకలు పెట్టారు! లోపలికి రాకుండా శిలావిగ్రహంలా అలా నిలబడిపోయారేమిటి?"

"శిలా విగ్రహం అంటే గుర్తొచ్చింది. సాలార్‌జంగ్ మ్యూజియంలో వెయిల్డ్ రెబెక్కా అనే అద్భుత సౌందర్యరాశి శిల్పం ఉంది రజనీ! బెంజోనీ గనక ఆ శిల్పాన్ని తెల్లపాలరాతితో కాకుండా నల్లపాలరాతితో చెక్కివుంటే చక్కగా నీ అంత బాగుండేది!"

"నేను నలుపని మీరేం వెక్కిరించనక్కర్లే గానీ లోపలికి రండి!" చిరుకోపంగా అంటున్నా ఆమె పెదిమలమీది చిరునవ్వు ఆమె సంతోషాన్ని బయట పెట్టేస్తోంది.

అతను లోపలికి రాగానే తలుపు గడియ పెట్టేసి అతన్ని మంచంమీద కుదేసింది రజని. పమిట కొంగుతో అతని తల తుడవడం మొదలెట్టింది.

"పొంకం — బింకం" అన్నాడు శ్రీకాంత్.

"ఏమిటీ?"

"పొంకం — బింకం, పొగరూ — విగరూ, బిగి — బిగి, వన్నెలు — చిన్నెలు" అన్నాడు గబగబ.

"ఏమిటా జంటపదాలు?"

"నిన్ను ఇప్పుడు ఇలా చూస్తుంటే జంటపదాలే గుర్తొస్తున్నాయ్. అవునూ! మన ఒంట్లో చాలా భాగాలు రెండేసి ఉండడానికి కారణమేమిటో తెలుసా?"

అనుమానంగా తలవంచి చూసుకుంది రజని. అతని తల తుడవడంలో తన పమిట జారిపోయింది. చురుగ్గా అతనివైపు చూసి పమిట సవరించుకుని అతన్ని మంచంమీదకు తోసేసి దూరంగా జరిగింది రజని.

**కథలపోటీలో కన్సొలేషన్ బహుమతి**

**రూ.500/— పొందిన కథ**

"జవాబు చెప్పవేం?" అన్నాడతను.

"ఏమో! నాకేం తెలుసు! నేను మీలా సైన్స్ చదువుకోలేదు"

అతను నవ్వాడు.

రజని లేచి అన్నం వడ్డించడం మొదలుపెట్టింది. గిన్నెలో కొద్దిగా అన్నం ఉంది. ఇంకో చిన్నగిన్నెలో అల్లంపచ్చడి.

అంతే!



ఒక్క ఆధరువుతో ఒక్క మనిషికి, ఒక్క పూటకు సరిపోయే అన్నాన్ని తాము ఇద్దరూ రెండుపూటలా సర్దుకు తింటున్నారు ఈ మూడు నెలల నుంచి.

కానీ ఇదికూడా ఇకముందు ఉండదని, ఇదే చివరి భోజనమని, నెక్స్టు మీల్స్ ఎప్పుడు, ఎక్కడనుంచి, ఎలా వస్తుందో అంతుబట్టటం లేదని తన భర్తా, తన ప్రియుడు, తన ప్రాణం అయిన ఈ శ్రీకాంత్ నోరుతెరిచి ఎలా చెప్పగలదు తను?

రజని కళ్ళలో నీటిపొర ఏర్పడింది.

వచ్చి ఆమె పక్కన కూర్చున్నాడు శ్రీకాంత్.

"తినండి" అంది.

"నువ్వో?"

"నేను తర్వాత తింటాను!"

"నేను ఈ కబుర్లు తర్వాత వింటానుగానీ దా తినెయ్ ఒక్క ముద్ద"

నాకు ఆకలిగా లేదు నిజంగానే!"

"నాకు అజీర్ణం చేసింది నిజంగానే! నోర్మూసుకుని నోరుతెరు!" అన్నంలో అల్లంపచ్చడి కలిపి ముద్దచేసి ఆమె పెదిమల దగ్గర పెట్టాడు శ్రీకాంత్.

మొహం పక్కకు తిప్పుకుంది రజని.

అతను ఆమె మొహాన్ని బలవంతంగా తనవైపుకి తిప్పుకున్నాడు. "పిచ్చమ్మాయ్! నాకు తెలుసులే! ఇంట్లో బియ్యం లేవు. ఉప్పు పప్పు లేవు. నూనె నెయ్యి లేవు. డబ్బూ దస్కం లేదు. ఇంక ఇల్లెలా గడుస్తుందా అని దిగులుమొహం పెట్టింది ఇల్లాలు. అవునా? దిగులు పడవలసిన అవసరం ఏమాత్రం లేదని హామీ ఇస్తున్నాను మేడమ్!"

ఆశగా చూసింది రజని "అంటే... మీకు ఉద్యోగం దొరికిందా?"

"దొరికినట్లే అనుకో! రోడ్లమీద చెడామడా తిరిగేస్తూ కనపడ్డ పిల్లామేకా ఎవర్నీ వదలకుండా అడిగేస్తున్నాను ఉద్యోగాలు ఏవైనా ఉన్నాయా అని. ఒక మేక ఇవాళ పన్నెండింటికి రమ్మంది. చూద్దాం మన లక్కు క్లిక్కవుతుందేమో?"

తెరపిన పడ్డట్లు నవ్వింది రజని.

ఆమె నవ్వడానికి నోరు తెరవగానే ఒక ముద్ద పెట్టేశాడు శ్రీకాంత్. ఆమె "అదేమిటి?" అనబోగానే ఇంకో ముద్ద పెట్టేశాడు. తను రెండు ముద్దలు తిని ఆమెకి నోట్లో మరోముద్దా, పెదిమలమీద మరో ముద్దూ పెట్టేసి చెయ్యి కడిగేసుకుని రివ్వున వెళ్ళిపోయాడు.

చిరునవ్వుతో తలుపు వేసుకోబోతూ ఆగిపోయింది రజని. బంగళాలోంచి ఇంటివోనరు హేమలతగారు తన లావాటి శరీరాన్నంతా చిన్నగొడుగు కింద ఉంచడానికి శ్రమపడుతూ గున్న ఏనుగులా గునగున్నా నడిచి వస్తోంది. ఆమె చేతిలో స్టీలుగిన్నె ఒకటి ఉంది.

"చేపకూరమ్మా! ఇవాళ ఫిషరీస్ డిపార్ట్‌మెంట్ వాళ్ళ ఆఫీసులో మాంచిచేపలు అమ్మారు. కాకినాడ సరుకట. మీరూ తింటారని కొంచెం కూర తెచ్చాను. తీసుకో!" అందామె ఆప్యాయంగా.

చిరునవ్వుతో తల అడ్డంగా తిప్పింది రజని. "నేను నాన్‌వెజ్. తిననండీ!"

"తినవా? అంటే మీరు బ్రాహ్మలా ఏమిటి?"

"నేనుకాదు. మావారు బ్రామిన్. ఆయన నా కోసం చాలా వదిలేశారు శ్రీకాంత్ శర్మ అనే పేరులో శర్మతోసహా! నేను ఆయన కోసం కొన్ని వదులుకున్నాను. వాటిలో నాన్‌వెజ్ తినడం ఒకటి."

"మరి మీరెవరు?" అంది హేమలత తటపటాయిస్తూ.

కొంచెం సందేహించి తనకు కష్టమైనా నష్టమైనా నిజమే చెప్పడానికి నిశ్చయించు కున్నదానిలా అంది రజని.

"మేము కళావంతులం!"

తన చెవులని తనే నమ్మలేని దానిలా అలానే నిలబడిపోయింది హేమలత చాలాసేపు.

"లోపలికి రండి!" అంది రజని ఇంటి యజమానికి ఇవ్వవలసిన మర్యాద ఇస్తూ. కానీ ఆమె గొంతులో బెరుకు ధ్వనిస్తోంది. తను ఉన్న విషయం చెప్పేసింది. ఈవిడకేమన్నా అభ్యంతరం ఉంటుందా? ఇప్పటికిప్పుడు ఇల్లు ఖాళీ చెయ్యమంటుందా?

మాట్లాడకుండా వెనక్కి తిరిగి వెళ్ళిపోయింది హేమలత.

ఆమె వెళ్ళిపోతుంటే రజని ప్రాణం రెపరెప లాడింది. ఏం జరుగుతుంది ఇప్పుడు?

తలుపు వేసుకోబోతుండగా హేమలతగారి నాలుగో అమ్మాయి లేత నీలంరంగు మారుతీకారు గేట్లో ప్రవేశించడం కనబడింది. ఆ అమ్మాయి పక్కనే హాండ్‌సమ్‌గా ఉన్న ఒక కుర్రాడు కూచునివున్నాడు.

వాన ఉధృతమయింది.

శ్రీకాంత్ తడుస్తున్నాడో ఏమో! ఎవర్నో కలవాలన్నాడు. కలిసే ఉంటాడా ఈపాటికి? ఉద్యోగం సంగతి ఏమయిందో! వెంటనే చిన్న ఉద్యోగం అన్నా దొరికితే బాగుండు!

ఉద్యోగం రాగానే శ్రీకాంత్‌ని వెంటనే రెయిన్‌కోట్ కొనుక్కోమని చెప్పాలి. వానాకాలం మొదలయిందిక! రెండ్రోజుల నుంచి మబ్బు వదలలేదు.

అప్పటినుంచి రాత్రి పదకొండుదాకా శ్రీకాంత్ కోసం కళ్ళలో వత్తులు వేసుకుని ఎదురు చూస్తూనే వుంది రజని.

పదకొండుంబావుకి వచ్చాడు శ్రీకాంత్ తడిసిపోయి, డస్సిపోయి, వడిలిపోయి అతని బట్టలు బురద కొట్టుకుని పోయి ఉన్నాయి.

లోపలికి రాగానే తలుపుగడియ పెట్టబోతూ బాధగా ఆగిపోయి చేతులవైపు చూసుకున్నాడు అతను. చేతులు బొబ్బలెక్కి ఉన్నాయి.

కంగారుగా చూస్తూ తనే గడియ పెట్టింది రజని.

పాదాలు కదుములు కట్టేసిన వాడిలా అడుగులో అడుగు వేసుకుంటూ నడుస్తూ వచ్చి మంచంమీద ఒరిగిపోయాడతను.

"ఏమయ్యిందండీ?" అంది రజని భయంగా.

"ఏమీకాలేదు... డబ్బులు దొరికాయి... రేపొద్దున్న కొద్దిగా సామాన్లు తెచ్చుకోవచ్చు... స్స్స్... అబ్బా!"

"ఒంట్లో బాగలేదా?"

"కొద్దిగా ఒళ్ళునెప్పులు! అంతే! పొద్దుటికి తగ్గిపోతుంది పడుకో!"

"కాళ్ళొత్తనా?"

"వద్దు. పడుకో?"

వినిపించుకోకుండా అతని పాదాల దగ్గర కూర్చుని కాళ్ళొత్తడం మొదలెట్టింది రజని. అతని కాళ్ళు వేడిగా



## ఎలావుంది?

"కొత్త గ్యాస్‌స్టవ్ కొన్నా ఎలావుంది పిన్నిగారూ" అడిగింది.


తళతళ మెరుస్తున్న స్టవ్‌ని చూడంగానే ఏడొచ్చింది పిన్నిగార్కి.

"అదేంటండీ. ఆ కన్నీళ్ళేంటీ?" కంగారుగా అడిగింది.

"కళ్ళు మండిపోతున్నాయి" చెప్పింది పిన్నిగారు.

—ఆరెల్. లావణ్య
(సికిందరాబాద్)

ఆట





### సంబోధన

యూనివర్శిటీలో ప్రొఫెసర్‌గా పని చేస్తున్న ఒక డాక్టర్‌ను కలుసుకోవటానికి వెళ్ళింది వెంకాయమ్మ.

"మిమ్మల్ని డాక్టర్ అని సంబోధించాలో ప్రొఫెసర్ అనాలో అర్థం కావటంలేదు" అంటూ సంభాషణ మొదలుపెట్టింది.

"ఎలా పిలిచినా నేనేం అనుకోను. నా స్నేహితులు నన్ను వెధవా అని కూడా సంబోధిస్తారు. అయినా నేనేమీ అనుకోను" అంటూ బదులిచ్చాడు.

—జోకర్ (హైదరాబాద్)

ఉన్నాయి. జ్వరం ఉంది.

ఆమె వేతులు సన్నగా వణుకుతుండడం అతని కాళ్ళకు తెలుస్తోంది. మెల్లిగా మూలుగుతున్నాడతను. కలతనిద్రలో పలవరింతలు మొదలయ్యాయి.

రాత్రంతా మేలుకునే ఉంది రజని.

తెల్లవారుతుండగా టెంపరేచర్ దిగిపోయింది శ్రీకాంత్‌కి.

పేద దీరింది రజని మనసు.

అప్పుడు గాఢనిద్రలోకి జారిపోయాడు శ్రీకాంత్.

బాగా తెల్లారాక బజారుకెళ్ళి హోటల్లో ఒక కప్పు కాఫీ పోయించుకుంది రజని శ్రీకాంత్ కోసం. ఒక బ్రెడ్డూ, కొద్దిగా బియ్యం, చిల్లర సామాన్లు కొన్నది.

తిరిగి వచ్చేసరి మేలుకుని ఉన్నాడు శ్రీకాంత్. "శ్రీమతి గారికి శుభోదయం!" అన్నాడు నీరసంగా నవ్వుతూ.

"ఆ శుభోదయమే! రాత్రెందుకు అంత హడలగొట్టేశారు మహాప్రభో?"

"సారీ డార్లింగ్! నిన్ను సుఖపెడతానని తీసుకొచ్చి కష్టపెడుతున్నాను కదూ?"

"నేనుమాత్రం మీ కష్టసుఖాల్లో పాలు పంచుకుంటానని వచ్చి ఊరికే తిని తీరుబడిగా కూచోవ డంలేదూ! ముందు బెడ్ దిగి బ్రెడ్డుతిని కాఫీ తాగండి! డాక్టర్ దగ్గరికెళదాం?"

"నీకేం పిచ్చా ఏమిటి? ఈ కాస్తదానికీ డాక్టరెందుకూ? ఉన్న కాసిని డబ్బులూ అయిపోడానికా? ఏం వద్దు!"

"ప్లీజ్ శ్రీకాంత్!"

"వాదించి విసిగించకు నన్ను!" అన్నాడు శ్రీకాంత్ స్థిరంగా.

అతని పట్టుదల ఎలాంటిదో తెలుసు రజనికి. అతను మాటంటే మాటే! అంత పట్టుదల ఉండబట్టే వాళ్ళ వాళ్ళందరూ వందరకాల అడ్డంకులు పెట్టినా లొంగకుండా ఎంబడి తనని పెళ్ళి చేసుకున్నాడు.

"సరే! మీ ఇష్టం కనీసం కదలకుండా రెస్టుగా పడుకోండి ఇవాళంతా?"

"ఇంకా నయ్యం ఇల్లు గడవద్దూ?"

మరోగంట తర్వాత బయటికి వెళ్ళిపోయాడు శ్రీకాంత్ రజని వద్దువద్దని బతిమాలుతున్నా వినిపించుకోకుండా.

అతను అటు వెళ్ళగానే ఇటు వచ్చింది హేమలత.

ఆమెని చూడగానే గుండె జారిపోయినట్లు అనిపించింది రజనికి. "వచ్చేస్తోంది! ఇంక అల్టిమేటమ్ ఇచ్చేస్తుంది ఇల్లు ఖాళీ చెయ్యమని!" అనుకుంటూ పైకి మాత్రం "లోపలికి రండి!" అంది మర్యాదగా.

చనువుగా వచ్చేసి మంచంమీద కూర్చుంది హేమలత. ఆమె కళ్ళల్లోకి బెరుగ్గా చూస్తోంది రజని.

హేమలత మొహంలో తిరస్కార భావమేమీ కనపడడంలేదు. తనచేతిలోని టిఫిన్ కారియర్‌ని రజనికి అందించింది.

"ఇవాళ చేపలకూర కాదమ్మా! అరటికాయ వేపుడు! నిరభ్యంతరంగా తినొచ్చు మీరు" అంది నవ్వుతూ.

ఆమె మాటలు వినగానే ఒక్కసారిగా చెప్పలేనంత రిలీఫ్ కలిగింది రజనికి. ఉన్న ఇబ్బందులకు తోడు ఇల్లు కూడా ఖాళీ చెయ్యవలసి వస్తుందేమో అన్న భయం తగ్గిపోయింది.

హేమలతవైపు కృతజ్ఞతగా చూస్తూ అంది. "నిన్న మేమెవరో చెప్పగానే వెంటనే ఇల్లు ఖాళీ చేయమని అంటారని బెదిరిపోయాను"

"ఏది? మీరు కళావంతులని తెలిగానేనా? ఎందుకంటాను? మేమూ కళావంతులమేగా!"

అదిరిపడి నోటమాట రాకుండా చూస్తూ ఉండిపోయింది రజని.

"మీరు వృత్తి చేస్తూనే ఉంటారా?" అంది హేమలత చాలా మామూలుగా.

తడబడుతూ చెప్పింది రజని. "మా వాళ్ళు అందరూ చేస్తూనే వుంటారు. నేను తప్ప! నేనలాంటిదాన్నికాను. అందుకే పెళ్ళి చేసుకుని బయటికి వచ్చేశాను."

"అదేం గొప్ప విషయంకాదు!" అన్నట్లు తేలిగ్గా నవ్వేసింది హేమలత. "అలాగా! మా అమ్మాయిలు నలుగురూ బిజినెస్‌లోనే ఉన్నారు. అంతా చాలా హైక్లాస్!"

వాళ్ళకి రెండు కార్లు ఎలా ఉన్నాయో ఇప్పుడు అర్థం అయింది రజనికి. చెప్పలేనంత జుగుప్స కలిగింది.

ఇలాంటి వాతావరణానికి దూరంగా పారిపోవాలనే తను పెళ్ళి, సంసారం కోరుకున్నది. శ్రీకాంత్ తనని పెళ్ళి చేసుకుంటానంటే పెన్నిధి దొరికినట్లు సంతోషపడి ఒప్పుకున్నది.

ఇప్పుడు మళ్ళీ అనుకోకుండా ఇలాంటి మనుషుల మధ్యే వచ్చిపడిందా? ఏమిటీ విచిత్రం?

శ్రీకాంత్ రాగానే తక్షణం వేరే ఇల్లు చూడమని చెబితే?

వేరే ఇల్లు! అంత సులభంగా దొరుకుతుందా? అద్దె ఎలా? అడ్వాన్స్ ఎలా?

ఆ వెంటనే ఇంకో ఆలోచన కూడా తట్టింది.

అసలు ఈ ఇల్లు మాత్రం ఇంత చౌకలో ఎలా దొరికింది తమకి? అడిగీ అడగ్గానే అవుట్‌హౌస్ ఉదారంగా ఇచ్చేయడంలో ఆంతర్యం ఏమన్నా ఉందా హేమలతకి?

వెదుక్కుంటూ వచ్చి సాలెగూట్లో ఇరుక్కుందా తను?

"మీరు ఇల్లు కావాలని వెదుకుతూ వచ్చినపుడు మారు మాట్లాడకుండా మీరెవరని అడక్కుండా నీ మొహం చూసి ఇచ్చేశాను. ఇప్పుడు చెప్పమ్మా! ఏ ఊరు మీది? అతనితో పరిచయం ఎలా అయింది? పెళ్ళి చేసుకున్నారా? లేకపోతే...." అంది హేమలత.

గాయపడినట్టు చూసింది రజని. "పెళ్ళి చేసుకున్నాం. రిజిస్టర్ మ్యారేజ్!"

"రిజిస్టర్ మ్యారేజా? ఎందుకూ? పెద్దవాళ్ళు ఒప్పుకోలేదా ఏమిటి?"

"వాళ్ళవాళ్ళూ ఒప్పుకోలేదు. మావాళ్ళూ ఇష్టపడలేదు. కానీ ఆయన చాలా గట్టిమనిషి. తనే అన్ని ప్రయత్నాలుచేసి నన్ను రిజిస్టర్ మ్యారేజ్ చేసుకున్నారు కానీ ఆయన కుటుంబానికి మా ఊళ్ళో చాలా ఇన్‌ఫ్లుయెన్స్ ఉంది. అక్కడ అడుగడుగునా అడ్డంకులతో బతకడం బావుండదని చెప్పి హైదరాబాద్ వచ్చేశాం"

ప్రసన్న వదనంతో వింటోంది హేమలత.

"అబ్బాయికి ఉద్యోగం ఏదన్నా దొరికిందా?"

విచారంగా చెప్పింది రజని. "కాళ్ళరిగిపోయేటట్లు


సూపర్ హిట్

అను దిక్కుమాలిన కథ

?

వివరాలకు

ఎదురు చూడాల్సిందే

తిరుగుతున్నారు మూడు నెలలనుంచి దొరకలేదు''

"ఏం చదివాడేం?"

"ఆయన బియెస్సీ సెకండియర్ చదువుతుండగా పెళ్ళి చేసుకున్నాం. నేను ఇంటర్ ప్యాసయ్యాను"

"మహామహా ఎమ్మేలూ, యమ్మెస్సీలూ చదివిన వాళ్ళకే దిక్కులేదు! ఇంక బియెస్సీ పూర్తిచెయ్యని వాళ్ళకి ఉద్యోగాలు దొరికేటట్లు ఉన్నాయా?" అంది హేమలత స్వగతంలాగా.

మాట్లాడకుండా దిగులుగా చూసింది రజని.

"ఈకాలపు పిల్లలు ఇంతే! ఆత్రం ఎక్కువా ఆలోచన తక్కువానూ!" అంది హేమలత లేచి నిలుచుంటూ.

"ఎప్పుడన్నా ఏదన్నా అవసరం వస్తే అడుగమ్మా, మొహమాట పడకు"

అనాసక్తిగా తల వూపింది రజని. హేమలత వెళ్ళిపోయింది.

శ్రీకాంత్ త్వరగా వచ్చేస్తే బాగుండుననిపించింది రజనికి. అతను సాయంత్రానికి గానీ రాలేదు. వస్తూనే మూలుగుతూ మంచంమీద పడుకుండిపోయాడు.

భయంగా అతని నుదుటిమీద చెయ్యివేసి చూసింది రజని. మళ్ళీ జ్వరం! వళ్ళు మసిలిపోతోంది! మూట మూడు డిగ్రీలకు తక్కువ ఉండదు!

గబగబ పెట్టె తెరిచి డబ్బులు లెక్కచూసింది రజని. పొద్దున్న కొద్దిగా సామాన్లు తేగా ఇంక రూపాయున్నర మాత్రమే మిగిలి వుంది.

శ్రీకాంత్‌కి జ్వరతీవ్రత పెరుగుతోంది. నిప్పుల కుంపటిలా ఉంది వళ్ళు. సంధి ప్రేలాపనలా అస్పష్టంగా ఏదేదో మాట్లాడుతున్నాడు.

దిక్కుతోచనట్లు అలాగే కాసేపు కూర్చుండిపోయింది రజని. అతన్ని డాక్టర్ దగ్గిరకి తీసుకెళ్ళాలి. ఈ సందు మొదట్లోనే డాక్టర్ ఉన్నాడు కానీ ఎంత ఛార్జి చేస్తాడో తెలియదు. తన దగ్గర డబ్బులేదు. గవర్నమెంట్ హాస్పిటల్‌కి తీసుకెళితే!?

అసలు హాస్పిటల్‌దాకా అతన్ని తీసుకెళ్ళడమెలా? నడిచే స్థితిలో లేడు శ్రీకాంత్. హేమలత వాళ్ళదగ్గర రెండు కార్లు ఉన్నాయిగానీ వాళ్ళెవరో తెలిశాక ఇంక వాళ్ళని సహాయం కోసం అడగాలనిపించడంలేదు. అంతకంటే ఏ దారిన పోయే దానయ్యనో దేబిరించడం మేలు!

గేటు దగ్గరికి వచ్చి చూసింది రజని. గేటు ముందరే ఒక రిక్షా నిలబడి వుంది.

దగ్గరగా వెళ్ళి "మావారికి జ్వరం! హాస్పిటల్‌కు వెళ్ళాలి!" అంది అతనితో గద్గదికంగా.

రిక్షా అతను లేచి నిలబడ్డాడు.

"కానీ నా దగ్గర డబ్బులు లేవు! రేపో ఎల్లుండో ఇస్తాను" అంది రజని ఒళ్ళు చచ్చిపోతూ ఉండగా.

రిక్షా అతను ఒక్కక్షణం ఆశ్చర్యంగా చూసి "సరే రండమ్మా! ఒక చోట ఉండేవాళ్ళం! ఒకళ్ళకి ఒకళ్ళు సహాయం చేసుకోకపోతే ఎట్లా?" అన్నాడు.

గబగబ అవుట్‌హౌస్‌లోకి వచ్చి శ్రీకాంత్‌ని లేపింది రజని. "రిక్షా వచ్చింది. పదండి. హాస్పిటల్‌కి వెళదాం!" అంది కంపిస్తున్న కంఠంతో.

"రిక్షానా అమ్మా! హాస్పటల్‌కా! మూడు రూపాయలివ్వండి! మూడు నిమిషాల్లో తీసికెళ్ళిపోతాను" అన్నాడు శ్రీకాంత్ కలవరిస్తూ.

నిశ్చేష్టురాలయ్యి ఆ మాటలు విన్నది రజని. ఆమెకి హఠాత్తుగా అర్థం అయింది ఈ రెండు రోజులనుంచి శ్రీకాంత్ డబ్బు ఎలా సంపాదిస్తున్నాడో?

రిక్షా తొక్కి సంపాదిస్తున్నాడా? తన శ్రీకాంత్!

అందుకేనా చేతులు కందిపోయాయి? అందుకేనా కాళ్ళనొప్పులూ ఒళ్ళు నొప్పులూ? అందుకేనా ఈ జ్వరం? ఎడతెరపి లేని వర్షంలో అలవాటులేని పని చెయ్యడంవల్ల వచ్చిందా ఈ పాడు జ్వరం?

ఎందుకింత పనిచేశాడు శ్రీకాంత్?

తనకోసమా? తనేనా అతని కష్టాలన్నిటికీ కారణం?

బయట పడుతున్న వర్షాన్ని మించి వర్షించసాగాయి ఆమె కళ్ళు.

కొద్ది నిమిషాల తర్వాత తనని తాను కంట్రోలులో పెట్టుకుని రిక్షావాలా సాయంతో శ్రీకాంత్‌ని లేవదీసింది రజని.

హాస్పిటల్‌కు చేరారుకానీ హాస్పిటల్‌లో శ్రీకాంత్‌ని చేర్చడానికి వీల్లేకపోయింది. బెడ్స్ ఖాళీ లేవన్నారు.

అసలు అతనిది అంత సీరియస్ కేసు కాదని ఇంటికి తీసుకెళ్ళి పొమ్మని పొద్దుటికి తగ్గిపోతుందని నిర్లక్ష్యంగా చెప్పారు డాక్టర్లు.



## కాదు

తాళం వేసున్న ఓ ఇంటి ముందు కూర్చున్న బాబుని చూసి, ఆ దారే వెళ్తున్న పెద్దమనిషి జాలిపడి ఐస్‌ఫ్రూట్, కాడ్‌బరీ చాక్‌లెట్ కొనిచ్చాడు.

అవి చూసి కుర్రాడు ఏడుపు మానటం చూసి ఆ పెద్దమనిషి సంతోషిస్తూ అన్నాడు "మీ యింట్లో వాళ్ళు వచ్చేవరకూ నే తోడుంటాలే"

"అసలు ఈ ఇల్లు మాదికాదు" అంటూ తుర్రుమన్నాడు తినడం పూర్తయ్యాక ఆ గడుగ్గాయి.

—కె. సురేఖ (హైదరాబాద్)

అది నిజమనిపించలేదు రజనికి.

దీనంగా చూస్తూ అక్కడే నిలబడిపోయింది.

దగ్గరలోనే ఉన్న వార్డుబాయ్ రజనిని పక్కకి పిలిచాడు. "వాళ్ళు అట్లనే అంటారమ్మా! మనిషి బాగా వర్షంలో తడిసినట్లున్నాడు. న్యుమోనియా కేసు ఇది! కొనప్రాణం కొట్టుకుంటుంది! వెంటనే ఇన్‌పేషంట్‌గా చేర్పించాలి. ఒక వంద ఇవ్వు బెడ్ అరేంజ్ చేస్తా!" అన్నాడు చిన్నగొంతుతో.

"నా దగ్గర బొత్తిగా డబ్బుల్లేవు. రూపాయున్నరే వుంది. నిజంగానే! ఇప్పుడు ఆయన్ని చేర్చుకుంటే తర్వాత డబ్బులు ఉన్నప్పుడెప్పుడన్నా తప్పకుండా తెచ్చిఇస్తాను. ప్రామిస్! ఇప్పుడు మాత్రం నాకు హెల్ప్ చెయ్యి!" అంది రజని బతిమాలుతూ.

అతను మాట్లాడకుండా అర్జెంట్ పనేదో ఉన్నట్లు అక్కడ్నుంచి వెళ్ళిపోయాడు.

కర్తవ్య విమూఢురాలిలా చాలాసేపు ఉండిపోయింది రజని.

అప్పుడు గుర్తొచ్చింది.

ఏదైనా అవసరం వస్తే తనదగ్గరకు రమ్మని హేమలత పొద్దున్న చెప్పడం.

శ్రీకాంత్‌ని అవుట్ పేషంట్ డిపార్ట్‌మెంట్ బయట వున్న అరుగుమీద పడుకోబెట్టి పరుగులాంటి నడకతో బంగళాచేరి లోపలికి వెళ్ళింది.

"రామ్మా! ఏమిటి సంగతి?" అంది హేమలత ఏమీ తెలియనిదానిలా.

"మావారికి జ్వరం! వళ్ళు మసిలిపోతోంది! హాస్పిటల్లో చేర్చుకోడానికి డబ్బులు అడుగుతున్నాడు. దయచేసి ఒక్క నూటయాభై అప్పుగా ఇవ్వగలిగితే ఆజన్మాంతం రుణపడి ఉంటాము" అంది చేతులు జోడిస్తూ.

అదోలా నవ్వింది హేమలత.

"రుణపడి ఉంటామంటే అప్పెవరిస్తారే అమ్మాయ్! నాకు రుణపడి ఉండేవాళ్ళు కాదు. డబ్బు సంపాదించి

ఇలియాస్ జోత్స్న
ఫైనల్ వార్నింగ్
ఫైనల్ వార్నింగ్
ఫైనల్ వార్నింగ్



జాగ్రత్త!

'ఆ వెధవన్నర సిగరెట్లు తాగితే నీ గుండె చెడిపోతుంది. జాగ్రత్త!' రాజుతో అంది జానకి. "ఔను జానకి! అందుకే వీటిని రూపుమాపాలని వరుసగా కాల్చి పారేస్తున్నాను. అంతే!' అన్నాడు రాజు.

—డి.సత్యమూర్తి (అమలాపురం)

పెట్టేవాళ్ళు కావాలి? అలాంటి వాళ్ళనే నేను ఆదుకుంటాను" అంది భావగర్వితంగా.

ఆ మాటల కర్థమేమిటో తెలుసు రజనికి.

చాలాసేపు తల వంచుకుని నిలబడి ఉండిపోయింది. తర్వాత నెమ్మదిగా అంది. "అందరు ఆడపిల్లలకీ పుట్టుకతోనే శీలం ఉంటుంది. దాన్ని నిలుపుకోవడమో, పోగొట్టుకోవడమో వాళ్ళ ఇష్టం మీద ఆధారపడి ఉంటుంది. నాకు నా పుట్టుకవల్లే శీలం లేకుండా పోయింది. కానీ లేని శీలాన్ని నిప్పులాంటి నా ప్రవర్తనవల్ల తెచ్చుకున్నాను. నిలుపుకున్నాను. విశృంఖలమైన ఈ వృత్తి అంటే నాకు అసహ్యం! అందుకే మా అమ్మ పెట్టినరంజనిఅన్న పేరు కూడా నాకు పరమ అసహ్యం. దాన్లో సున్నా తీసేసి రజనిని అయ్యాను. నా శీలం నా ప్రాణంకంటే ఎక్కువ! అమ్మా! నామీద దయతలిచి ఒక్క మాట..."

హేళనగా అంది హేమలత "నీ మొగుడూ రెక్కలు ముక్కలు చేసుకుంటూ వానలో రిక్షాతొక్కి జ్వరం తెచ్చుకున్నాడు. నాకు తెలుసు! అతను అంత శ్రమ పడవలసిన అవసరం ఏమొచ్చిందీ? నువ్వు రోజుకొక్క గంట కళ్ళు మూసుకుని వళ్ళప్పగిస్తే చాలు! డబ్బే డబ్బు!"

చివుక్కున వెనక్కి తిరిగింది రజని.

"అమ్మాయ్! పెద్దదాన్ని చెబుతున్నా! నా మాటవిను!" అంది హేమలత బుజ్జగిస్తున్నట్లు. "నా దగ్గర ఉన్న నలుగురు ఆడపిల్లల్లో ఒక్కమ్మాయే నా కూతురు. కానీ మిగతావాళ్ళని కూడా నా కూతుళ్ళలాగే చూసుకుంటున్నానా లేదా? అలాగే నిన్నూ చూసుకుంటాను. నా కలెక్షన్‌లో నల్లపిల్లలు లేరు. అందుకే నిన్ను చూడగానే అవుట్‌హౌస్ అద్దెకిచ్చాను ఎప్పటికన్నా నిన్ను దార్లోకి తెచ్చుకోవచ్చని"

వినడానికే చీదరగా ఉంది రజనికి.

హేమలత చెబుతూనే ఉంది. "ఆడదాని బతుకు అందం ఉన్నంతవరకే! రజనీ! ఆడది పదిహేనేళ్ళ దగ్గరనుంచి పాతికేళ్ళదాకా ఆఫ్రికా ఖండం లాంటిది. పరిశోధింపబడని మిస్టరీలాంటిదన్న మాట! పాతికేళ్ళ నుంచి ముప్పయి అయిదేళ్ళదాకా ఆసియా ఖండం లాంటిది. వేడివేడిగా ఉత్తేజకరంగా ఉంటుంది.

ముప్పయి అయిదు నుంచి నలభై అయిదుదాకా అమెరికా ఖండం లాంటిది. ఎంతో సంపద, ఎన్నో వనరులు సమృద్ధిగా కొల్లగొట్టుకోడానికి వీలైన ప్రదేశం. నలభై అయిదునుంచి యాభైఅయిదు దాకా యూరోప్ ఖండం లాంటిది. అంతా పరిశోధింపబడిన ప్రదేశమే. కానీ అక్కడక్కడ ఇంకా ఆకర్షణలు మిగిలే ఉంటాయి.

కానీ రజనీ! యాభై అయిదేళ్ళ తర్వాత ఇంక ఆడది ఆస్ట్రేలియా ఖండం లాంటిదే! ఆస్ట్రేలియా అంటే అడుగున అక్కడెక్కడో ఉందని అందరికీ తెలుసు. కానీ ఎవరికీ ఏ ఇంటరస్టూ ఉండదు. విన్నావా?"

అప్పటికే గుమ్మం దాటి బయటికి వచ్చేసింది రజని. మళ్ళీ హాస్పిటల్‌కి పరుగు ఊపిరందకుండా.

అక్కడికెళ్ళగానే నర్సు ఎదురొచ్చింది "బాడీని తీసుకెళ్ళిపో అమ్మా!" అంది చాలా మామూలుగా.

# బాడీ!!!

## బాడీ!!!

### బాడీ!!!

అయిపోయిందా? అంతా అయిపోయిందా?

బాడీ! శ్రీకాంత్ కాదు! ఫలానా వారి కొడుకు కాదు! తన భర్త కాదు! కేవలం బాడీ! శవం!!

అంతేనా? అయిపోయిందా? అంతా అయిపోయిందా? తన మూడుముళ్ళ ముచ్చట మూడు నెలల ముచ్చట అయిపోయిందా? తన ప్రాణం తనని వదిలేసి వెళ్ళిపోయిందా?

మళ్ళీ వార్డుబాయ్ ప్రత్యక్షం అయ్యాడు.

"రెండొందలియ్యమ్మా! బాడీని ఇప్పుడే నీకిప్పించే ఏర్పాట్లు చేస్తా! లేకపోతే మార్చ్యురీలో పడేస్తారు. రేపటిదాకా ఇవ్వడం కుదరదు. ఇక్కడే మనకు తెలిసిన టాక్సీలు ఉన్నాయ్! వంద రూపాయలిస్తే బాడీని ఇంటికి చేరుస్తారు. ఏమంటావు" అన్నాడు గుసగుసగా.

ఏముంటుంది? డబ్బులులేవని శ్రీకాంత్‌ని హాస్పిటల్‌లో చేర్చుకోలేదు వీళ్ళు! డబ్బులు లేకపోతే ఇప్పుడతని శవాన్ని కూడా ఇవ్వమని బెదిరిస్తున్నారు.

శవం!!! శ్రీకాంత్ కాదు! శవం!!

తనకోసం చదువునీ, కుటుంబాన్నీ, కులాన్నీ, ఊరినీ, ఇప్పుడు ఈ లోకాన్నీ వదిలేసిన శ్రీకాంత్ శవం!

తనని పోషించడం కోసం చివరికి రిక్షాకూడా తొక్కిన శ్రీకాంత్ శవం!

అక్కడే కుప్పకూలిపోయి కుమిలిపోతోంది రజని. ఆమె కళ్ళవెంబడి నీళ్ళు జలపాతంలా కారిపోతున్నాయి.

తనకోసం ఇంతచేసిన అతని కోసం తనేం చేసింది? ఏం చెయ్యాలి? ఏం చెయ్యగలదు?

కనీసం అంత్యక్రియలన్నా చేయించలేదా తన ప్రియుడికి తన భర్తకి తన శ్రీకాంత్‌కి?

ఎందుకు చేయించదు? చేయిస్తుంది! తన భర్త అంతిమయాత్ర అనాథ ప్రేతానికి జరిగినట్లు జరగడానికి వీల్లేదు! వీల్లేదు! వీల్లేదు!

మరి డబ్బు!

అదెంతపని! తను తలుచుకుంటే పాడు డబ్బు క్షణంలో సంపాదించగలదు!

ఈ శీలాన్ని అమ్మేసి!

తన కోసం ఇంత చేసిన శ్రీకాంత్ దిక్కులేని చావు వచ్చిపోయి అనాథప్రేతంలా పడిపోయి ఉన్నప్పుడు తనకింకా ఈ శీలమెందుకు? ఎవరికోసం?

ముందు ఈ శీలాన్ని అమ్మేసి అతని అంత్యక్రియలు చేయిస్తుంది. తర్వాత తను చనిపోతుంది.

అలాగే జరగాలి! జరిగి తీరుతుంది.

పరలోకంలో తామిద్దరూ కలుసుకుని యుగయుగాలూ ప్రేమైక జీవులలా గడిపెయ్యాలి! అంతే!

కృతనిశ్చయంతో లేచి నిలబడింది రజని. "ఒక గంటలో వస్తాను" అని చెప్పింది వార్డ్‌బాయ్‌తో. "వచ్చి..." ఆమె గొంతు రుద్ధమయింది. "...బాడీని తీసుకెళతాను"

త్వరత్వరగా బంగళా చేరుకుంది రజని.

"వచ్చావా! రా! నువ్వొస్తావని నాకు తెలుసు!" అంది హేమలత విశాలంగా నవ్వుతూ. "ఇంకో ఐదు నిమిషాల్లో పెద్ద కస్టమర్ ఒకాయన వస్తారు. ఆయనకే మాత్రం కష్టం కలిగించకుండా సుఖపెట్టాలి? తెలిసిందా? అయిదొందలిస్తాను"

బిజినెస్!

అంతేగానీ నీ భర్త ఎలా ఉన్నాడనే కుశల ప్రశ్నలేదు.

తల వంచుకుని తలవూపింది రజని.

సరిగ్గా అయిదు నిమిషాల తర్వాత ఆ కస్టమరుతోబాటు గదిలోకి నడిచింది.

సరిగ్గా అదేరోజున ఆ బ్రోతల్‌హవుస్ మీద పోలీసు రెయిడ్ జరిగింది.

సరిగ్గా గంట తర్వాత చేరింది రజని.

హాస్పిటల్‌కి కాదు... పోలీస్‌స్టేషన్‌కి!

*

సంపహో

